RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 32 పేజీలు: 04 బుధవారం 16 జులై 2025

# ఉద్యోగాలు వస్తాయి ఆందోళన వద్దు




మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగైపోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్ల ఉద్యోగాలు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చిందని చెప్పారు. చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి అని సూచించారు.లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి. అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుందని వివరించారు

## పాలిసెట్ మొదటివిడతలో 18,984 సీట్ల కేటాయింపు





మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ పాలిసెట్-2025 మొదటి విడత అడ్మిషన్లకు సంబంధించిన వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు వివరాలను సాంకేతిక విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది.విద్యా సంవత్సరం 2025-2026కు డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కౌన్సెలింగ్ మొదటివిడతలో 18,984 మంది విద్యార్థులు సీట్లు పొందారు.

## కొత్త కళాకారుడు వచ్చాడు

### బీజేపీ అధ్యక్షుడిపై కాంగ్రెస్ ఎంపీ సెటైర్లు



మన సాక్షి గొంతుక డెస్క్ పాత కళాకారులు పోయి కొత్త కళాకారుడు వచ్చాడని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ సెటైర్లు సంధించారు. రాంచందర్ రావు మాటల్లో సబ్జెక్ట్ లేదు.. ఆయనకు మతి మరుపు ఉన్నట్లు ఉందనకుంట..గత పదేళ్ల తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దుతున్నారని అన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రేషన్ కార్డులలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఫోటో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. త్రిబుల్ ఆర్ ,మెట్రో ఫేజ్-2 దగ్గర మోడీ ఫోటోలు పెడతామన్నారు.బ్రిటీష్ హాయాంలోనే కొందరు మైనారిటీ ముస్లింలను బీసీలలో చేర్చారు.. బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా మైనారిటీ ముస్లిం లు బీసీలలోనే ఉన్నారు.. రాంచందర్ రావు విషయపరిజ్ఞానం పెంచుకుంటే మంచిదన్నారు. గత పదేళ్ళలో ఏరోజైనా తుంగతుర్తి అభివృద్ధి గురించి జగదీష్ రెడ్డి మాట్లాడాడా..? గంజి లేని జగదీష్ రెడ్డి బెంజ్ లో ఎలా తిరుగుతున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు.




## పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయండి..

మన సాక్షి గొంతుక డెస్క్ పిల్లల తల్లిదండ్రులు ఆధార్‌ను అప్‌డేట్ చేయాలని ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ మంగళవారం సూచించింది. ఈ మేరకు మంత్రిత్వశాఖ ఓ ప్రకటన జారీ చేసింది. తల్లిదండ్రులు, సంరక్షకులు ఎవరైనా ఆధార్ కేంద్రానికి వెళ్లి పిల్లల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయవచ్చని పేర్కొంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు ఉంటే ఫొటో, పేరు, పుట్టిన తేదీ, జెండర్, చిరునామా వంటి వివరాలను మాత్రమే ఆధార్‌లో నమోదు చేస్తారని పేర్కొంది. పిల్లల వేలిముద్రలు, ఐరిస్ తీసుకోరని చెప్పింది.పిల్లల వయసు ఐదేళ్లు దాటిన వెంటనే వేలిముద్రలు, ఐరిస్‌తో పాటు ఫొటోను సైతం ఆధార్‌లో అప్‌డేట్ చేయించాలని చెప్పింది. ఈ అప్‌డేట్ ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలకు పూర్తిగా ఉచితమని.. ఏడు సంవత్సరాల తర్వాత అప్‌డేట్ ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ.100 వసూలు చేయనున్నట్లు చెప్పింది.



## పెట్టుబడిదారులూ.. మీ మద్దతు కావాలి

### ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ 10 శాతం సహకారం అందించాలని, ఆ దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారురాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్‌లతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తాం. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నాం" అని అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు అనమేని రాజు ఆధ్వర్యంలో సోమవారం రోజున లబ్ధిదారులు రాగుల పద్మ, గర్నెపల్లి మంజుల, దుబాసి శ్యామల,జిల్లాల మంజుల, జిల్లాల మల్లేశం ల లబ్ధిదారులందరికీ 1,50,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి మరియు కేకే మహేందర్ రెడ్డికి, మరియు మండల అధ్యక్షుడు యేళ్ల బాల్రెడ్డికి, పోతుగల్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మామిండ్ల ఆంజనేయులు, తోట ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం.

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా -

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిరాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన జంపెల్లి శిరీష కొద్ది కాలం క్రితం సీ ఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకుంది. గూడూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు చేతుల మీదుగా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, పేద ప్రజల సంక్షేమమే ఎజెండాగా పని చేసే ఏకైక ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గృహ లక్ష్మి, మహాలక్ష్మి,భూ భారతి వంటి పథకాలతో పాటు మేనిఫెస్టో లో చెప్పినట్టు 6 గ్యారంటీల అములు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరును ప్రజలు అడుగడుగునా జేజేలు కొడుతున్నారని, రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా ప్రజలు తమ మద్దతు తెలుపబోతున్నారని భరోసా నీ వ్యక్తం చేశారు. లబ్ధిదారులు శిరీష మాట్లాడుతూ సీ.ఎం రేవంత్ రెడ్డి కి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియ జేసింది.ఈ కార్యక్రమం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు, ఉపాధ్యక్షుడు పుల్లూరి మధు, రమేష్, భాను, నర్సింలు, ప్రవీణ్..తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ నేత చందు నాయక్ ని వెంటాడి చంపిన ప్రత్యర్థులు..

### కారంపొడి చల్లి కాల్పులు జరిపిన దుండగులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 15 హైదరాబాద్ మలక్ పేట్ లో ఉదయం కాల్పులతో తెల్లవారింది. సిపిఐ నేత చందు నాయక్ శాలివాహన పార్కులో సుమారుగా 7:30 కి వాకింగ్ చేస్తుండగా వైట్ షిఫ్ట్ కారులో వచ్చిన నలుగురు అతనిపై కారంపొడి చల్లి పారిపోతుంటే కాల్పులు జరిపి చంపారు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. పాత కక్షలు నేపథ్యంలో దేవరుప్పులకు చెందిన సిపిఐ ఎం ఎల్ నేత రాజేష్ ఈ హత్య చేశాడని చందు భార్య ఆరోపించారు. ఈ వార్త విన్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు ఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీ వద్ద గుండెలు బాదుకుంటూ విలపించారు. రాజకీయ పాతకక్షలే మా నాన్న ప్రాణాలు తీసాయి అంటూ మృతుడి కూతురు పోలీసుల ముందు రోధించారు. పోలీసులు నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తమ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.




## ఎలివేటెడ్ కారిడార్ పై బిజెపి వ్యాఖ్యలు హాస్యాస్పదం.. మన్నె క్రిశాంక్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 15 హైదరాబాద్ కంటోన్మెంట్ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ కు సంబంధించి ఇచ్చిన 303 కోట్ల పరిహారంపై భారతీయ జనతా పార్టీ తీసుకుంటున్న క్రెడిట్ హాస్యాస్పదమని రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్ తీవ్రంగా మండిపడ్డారు. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కేంద్ర రక్షణ శాఖ నుండి 750 కోట్ల సర్వీస్ ఛార్జీలు విడుదల చేస్తామని బిజెపి తప్పుడు హామీ ఇచ్చిన విషయం ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. బిజెపి తప్పుడు హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడంపై ఆయన మండిపడ్డారు. అలాగే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సుమారు 35 వేల ఓట్లు తొలగించిన విషయంపై తిరిగి ఆ ఓట్లను జాబితాలలో చేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అలాంటి ఓటు హక్కును తొలగించడం అన్యాయమని రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని న్యాయం జరుగుతుందని న్యాయస్థానంపై తమకు నమ్మకం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## దశదిన ఖర్మకు హాజరైన ప్రజా సంఘాల నాయకులు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 15 హైదరాబాద్ మండల కేంద్రానికి చెందిన న్యాయవాది అసైన్డ్ భూమి సమితి ఏబీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ అన్న కలకోటి రాజేందర్ ఇటీవల మరణించగా మంగళవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్,ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో నాయకులు హాజరైనారు.ఈ సందర్భంగా న్యాయవాది కల కోటి మహేందర్ తో పాటు,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,సంతాపాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు సందెల రవీందర్, మోరే ఐలయ్య,మాట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి...

ఖిల్లా ఘన్పూర్ మండల్ జులై 15 మన సాక్షి గొంతుక స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కోసం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ ను కలిసి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వికలాంగులకు నామినేటెడ్సభ్యులు గాప్రాతినిధ్యం పెంచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ మంగళవారం కమిటీ చైర్మన్ షఫీ అహ్మద్ వైస్ చైర్మన్ దైనం పల్లి మల్లికార్జున్ నేతృత్వంలో ప్రతినిధి బృందం రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ను హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్ లోఆయన నివాసంలో కలిసింది. ఈ సందర్భంగా వారికి వినతిపత్రం అందజేసింది రానున్న స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ పద్ధతుల్లో ప్రాతినిధ్యం కల్పించే అంశంపై మంత్రివర్గంలో చర్చించాలని విజ్ఞప్తి చేసింది ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడదని మంత్రికి ప్రతినిధి బృందం తీసుకెళ్ళింది కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రికి గుర్తు చేశారు చత్తీస్గడ్ రాజస్థాన్ తమిళనాడు రాష్ట్రాలు పంచాయతీ రాజ్ చట్టంలో సవరణలు చేసి వికలాంగులకు స్థానిక సంస్థలో ప్రతి నిధ్యం కల్పిస్తున్న విషయం తో పాటు అందుకు సంబంధించిన చట్ట సవరణ ప్రతులను మంత్రి పొన్నంకు అందించారు.దీని పై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చాలా అవసరమైన కోరిక అని వ్యక్తిగతంగా ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అవసరమైతే దీనిపై ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా లేఖ కూడా రాస్తానని హామీ ఇచ్చారు మంత్రిని కలిసిన వారిలో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ చైర్మన్ షఫీ అహ్మద్ వైస్ చైర్మన్ దైనంపల్లి మల్లికార్జున్ రాష్ట్ర నాయకులు శబరి చావ్లా శ్రీకాంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేశ్వర్ సాయి భాస్కరాచారి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## కురుమల అభివృద్ధికి సంఘం నాయకులు కృషి చేయాలి: బండమీది వెంకటయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి కురుమల అభివృద్ధికి కురుమ సంఘ నాయకులు కృషి చేయాలని శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య పిలుపునిచ్చారు. శంకర్పల్లి మండలం కొండకల్ గ్రామంలో మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ సమక్షంలో కొండకల్ గ్రామం కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. కొండకల్ గ్రామ కురుమ సంఘ అధ్యక్షుడుగా గుత్తి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా తైదల రవిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా కడమెన అశోక్, కార్యదర్శులుగా గోరీగ శ్రీహరి, చీర విట్టల్, కోశాధికారిగా భానుర్ రాఘవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ... ఈ విధంగా గ్రామ గ్రామాన సంఘం కమిటీలు ఏర్పాటు చేసి కురుమల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, గ్రామ పెద్దలు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుడి ప్రాణం తీసిన కంపెనీ

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం,ఎయిర్పోర్ట్ గేటు సమీపంలో ఉన్న కపిల్ చిట్ ఫండ్ సంస్థ ఎదురుగా ఉన్న స్టోన్ క్రషర్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడి మృతితో తీవ్ర ఆవేదన నెలకొంది.ఒడిషా రాష్ట్రానికి చెందిన వికాస్ (25) అనే యువకుడు,రంగనాయకుల కాలనీలో నివాసముంటూ,క్రషర్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ,జూలై 14 రాత్రి కంపెనీ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటనపై ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.దత్తు నాయక్ మండిపడి స్పందించారు.కార్మికులకు కనీస భద్రత కల్పించకుండానే,నిబంధనలను పాటించకుండా, వారి ప్రాణాలను గాలికి వదిలేస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ,స్థానిక నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ నైతం పవన్,ఏఐటీయూసీ నాయకులు కె.రాజు,వేణు గౌడ్,పి.దేవేందర్ గౌడ్,భాస్కర్,చంద్రశేఖర్,శ్రీరామ్,అనిల్ తదితరులు పాల్గొని ఆందోళన నిర్వహించారు.మధ్యవర్తిత్వంతో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో, మృతుని కుటుంబానికి రూ. 6.50 లక్షల నష్టపరిహారం, అదనంగా యాక్సిడెంట్ వాహనం ద్వారా ఇన్సూరెన్స్ పరిహారం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.బి.దత్తు నాయక్ అన్నారు,కార్మికుల రక్షణ నేడు అనవసరం కాదు, అవసరం. సేఫ్టీ లేకుండా ఒక్కరికైనా నష్టం జరిగినా, దానికి బాధ్యత వహించాల్సిన వారు తప్పించుకోలేరు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



## శంకర్పల్లి శ్రీ సరస్వతి మందిర్ పాఠశాలకు రోటరీ క్లబ్ చేయూత




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ సరస్వతి మందిర్ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ మొయినాబాద్ వారు చేయూతనందించారు. ఈ సందర్భంగా మంగళవారం క్లబ్ అధ్యక్షుడు ఓదెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాలకు అదనపు తరగతులను సమకూర్చి క్లబ్ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెసిడెంట్ రాజశేఖర్, సభ్యులు పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు చదివే 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు క్లబ్ తరఫున స్కూల్ బ్యాగులను, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఓదెల రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల తరఫున క్లబ్ టీం సభ్యులకు ప్రధానోపాధ్యాయురాలు శిరీష కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ శివాని త్రివేవాలా, శాంతి, రవీందర్ అగర్వాల్, శ్యామ్ పాల్ రెడ్డి, యశ్వంత్ శభాక్, పాఠశాల సమితి కమిటీ అధ్యక్షుడు డా. జయప్రకాష్, బచ్చు రామ్మోహన్, శ్రీపాల్ రెడ్డి, గోపాల్, దండు రాఘవేందర్, మిరియాల విశ్వనాథ్, దిలీప్, మిరియాల శ్రీనివాస్, మోకిల నరసింహారెడ్డి, పురం గోపికృష్ణ, పురం రామకృష్ణ, లింగం, ఉపాధ్యాయులు, సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025

# ఎవ్వరి క్వార్టర్లు వారికిస్తే అదే పది వేలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 15.మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ లో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ...సింగరేణిలో రమారమి తన యాభైఏండ్ల ప్రయాణంలో 1975 నుండి 2025 వరకు ఇంత దుస్థితిలో సింగరేణిని ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే బాగుపడుతం అనుకున్నం కానీ బాధపడుతున్నం అన్నారు.మభ్యపెడుతూ పబ్బంగడుపుతున్న గుర్తింపు ప్రభుత్వ (ప్రాతినిధ్య) సంఘాలు ఇప్పటికైనా హక్కుల పరరక్షణకు పాటుపడాలన్నారు. కొత్త గనులు తెస్తాం తెస్తాం బారాసాల్ గడిసినయ్ అన్నారు.గనులు అలాటుమెంటు చేపిస్తమంటే సింగరేణికార్మికులు జేజేలు కొడతరు కానీపన్నెండేండ్లనుండి చెప్పి చెప్పి కార్మికుల మభ్యపెడుతున్నారని, తెలంగాణ వచ్చిన ఇంతవరకు ఒక్క కొత్త గని కూడా రాలేదన్నారు. స్వంత ఇంటి పథకం అంటే నిజమే అనుకున్నం కానీ అది ఎన్నికల కుతంత్రమే అయ్యిందన్నారు.ఎవ్వలకు జాగలు డబ్బులివ్వకున్నా ఎవ్వరిక్వార్టర్ వాల్లకిస్తే అదేపదివేలన్నారు. సింగరేణి కార్మికుడు బార్డర్ల సైనికుడని ఇన్ కం టాక్స్ రద్దుచేస్తమంటే వారెవ్వా తెలంగాణ ప్రభుత్వం అనుకున్నం కానీ మనకివ్వాల్సిన బకాయిలు కూడా 40 వేలకోట్లు ఎగనామం పెట్టరనుకోలేదాన్నారు. తెలంగాణ వచ్చినంక మనదేకదా ప్రభుత్వం ఇంకమనకేం డోఖా లేదనుకున్నం కానీ పన్నెండేండ్లనుండి ఒక్కగనికూడా కొత్తది రాలేదాన్నారు. సగం గనులను మూసేసింద్రు అన్నారు. నూతనంగా జి.పి.రావ్, ఎన్టీఆర్ హయాంలో ఇచ్చినట్టు రన్నింగ్ తో పనులిస్తరనుకున్నం కానీ లక్షాఇరవై వేలనుండి మూడోవంతు నలభైవేలకు కుదిస్తరనుకోలేదన్నారు. సింగరేణి కొత్తగా థర్మల్ , సోలార్ లో ఇతర రంగాల్లో ప్రవేశిస్తుంటే కార్మికులను సింగరేణి కార్మికులనే నియమిస్తరనుకున్నాం కానీ కాంట్రాక్టు కార్మికుల నియమిస్తరనుకోలేదన్నారు. క్వార్టర్లు , డిప్టేషన్ , ప్రమోషన్లు , మెడికల్ పారదర్శకంగా ఉంటాయని నమ్ముకున్నాం కానీ అమ్ముకుంటారని అనుకోలేదన్నారు.అవినీతి అంతమైతదనుకున్నాం కనీ డీజిల్లో , ఓ.బీ. లో , గ్రేడ్లలో , కాంట్రాక్టుల్లో చివరకు ప్రమోషన్లలో కూడా అవినీతి దందానే రాజ్యమేలుతుందనుకోలేదన్నారు.విజిలెన్స్ పేరుతో మెడికల్ ఆపడం హాస్యాస్పదమని వారన్నారు.మెడికల్ ఇన్వాలిడేషన్ ఏ ఏరియాలో వారిని ఆ ఏరియాలో చేస్తే అవినీతికి చోటుండదని వారు సూచించారు.కార్మికన్నల్లారా యువ కార్మిక బిడ్డలారా మేల్కొనండి హెచ్ ఎం ఎస్ లో చేరి మన హక్కుల పరిరక్షణకు సిద్ధంకండని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జే. శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి , కేంద్రనాయకులు తిప్పారపు సారయ్య ,వెల్దిసుదర్శన్ , జెల్లిరాజేష్ , ప్రదీప్ , చొప్పరి రామస్వామి , తదితరులు పాల్గొన్నారు.



# బిసి ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో మహా ధర్నా

## పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి విజయ్ కుమార్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 15 హైదరాబాద్ బీసి ప్రజా ప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బిసి నాయకుల మహాధర్నా కార్యక్రమంలో పాల్గన్న.తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ మరియు మహిళా నాయకులు బిసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇందిరా పార్క్ వద్ద బీసీ సంఘాల మహాధర్నా

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ధర్నా చౌక్ వద్ద జరిగిన బిసి సంఘాల మహా ధర్నా కార్యక్రమానికి హాజరైన ఎల్లారెడ్డిపేట మండల బీసీ నాయకులు

## వన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన నున్న..

# ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 15 ( మనసాక్షి గొంతుక ): ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని ఖిల్లా గట్టు ఆంజనేయస్వామి వెళ్లే రోడ్డులి మార్గంలో నిర్వహించే వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న వనపర్తి శాసనసభ్యులు తుడి మేగా రెడ్డి మండల పరిధి లోని సభ్యులతో పాటు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, , మైనార్టీ సంఘాల అధ్యక్షులు %చీూఖ×% సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది

# విద్యుత్ సమస్యలు పరిష్కరించబడును



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిది:17.07.2025 న బచ్చన్నపేటకార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కొరకు సమావేశాన్ని ఏర్పరచినట్లుటి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తెలిపారు. ఈ లోకల్ కోర్టులో జనగామ మరియు బచ్చన్నపేట మండలాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు, ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు . కావునవిద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అని తెలిపారు ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ వేణుగోపాలచారి, విద్యుత్ అధికారులు చైర్పర్సన్ , విద్యుత్ సిబ్బంది,కె రమేష్, ఎన్ దేవేందర్, ఎం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ





ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూబి గత పది సంవత్సరాలలో బీసీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు సరికదా ఉన్న రిజర్వేషన్లను తగ్గించిన ఘనత మీది , దేశంలో ఎక్కడ లేని విధంగా ఏకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మాది అన్నారుబి ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే బాధ్యతతో 500 కే గ్యాస్ సిలిండర్ అయితేనేమి ఉచిత విద్యుత్ మరియు ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు వడ్డీ లేని రుణాలు మరియు మహిళా మణులను కోటీశ్వరురాలను చేయడమే లక్ష్యంగా వారికి పెట్రోల్బంకులనుబస్సులను అందజేస్తున్నకాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు సరికాదు అన్నారుబిఇక రైతులు రైతుల పట్ల అపారమైన ప్రేమ ఉన్నట్టు నటించి రైతుబంధు పేరిట మిగతావన్నీ ఇవ్వకుండా మోసం చేసింది మీరు కాదా? ఈరోజు రైతులకు దాదాపుగా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే లక్ష కోట్లకు పైగా ఖర్చుపెట్టిన ఘనత మాకే దక్కింది అన్నారు మాది చేతల ప్రభుత్వం మీకు లాగా మాటల ప్రభుత్వం కాదు అన్నారుబి కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకుని ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కమిషన్లు మింగిన మీరా మా ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించేది తోట నీ తాట తీస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు.బిముస్తాబాద్ మండల టిఆర్ఎస్ నాయకులు కూడా మొన్న మేము డబుల్ బెడ్ రూమ్ లు ఐదు ఖాళీగా ఉంటే అవి ఇస్తే ఏవేవోపనికిమాలిన ఆరోపణలు చేస్తా ఉన్నారు. వారికి చెప్పేది ఒకటే గతంలో మీరు పంచిన డబుల్ బెడ్ రూంలో పంచగా ఈ ఐదు డబుల్ బెడ్రూమ్ లకు ప్రొసీడింగ్స్ ఎందుకు ఇవ్వలేరు? మేము ఇస్తే తప్పా!బిమీరు ఆరోపణలు చేస్తున్న అతని గురించి మేము ఆల్రెడీ కలెక్టర్ కి చెబితే గవర్నమెంట్ రూల్స్ ప్రకారం ఒంటరి అతనికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం కుదరదు అని రిజెక్ట్ చేయడం జరిగింది అంతేకానీ మాపై ఎవరికి కోపం లేదు మేము పేద ప్రజల పక్షాన నిలబడే వాళ్ళం అన్నారుబి ఇదే డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ఎంతమందిక అర్హులకు మీరు పారదర్శకంగా ఇచ్చారు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి అన్నారుబిఈ కార్యక్రమంలో చీకోడు నామపూర్ మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ గన్నె భాను దొనుకుల కొండయ్య మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ల విజయ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎదునూరి భానుచందర్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి కొండల్ రెడ్డి చంద్ర మౌళి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారుబి



## తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండించిన జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 15. మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న అనుచిత వాక్యాలు చేశాడని చెప్పి తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడాన్ని బీసీ సమాజం పై దాడిగా భావిస్తున్నాం అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మన సంస్కృతి కాదని, మల్లన్న పై దాడికి ఉసిగొలిపిన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బేసిరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న పార్టీ పెడితే మా పప్పులు ఉడకవన్న ఉద్దేశంతో దాడికి పాల్పడిందని భావిస్తున్నామని, ఇలాంటి ఘటన పునరావృతం అయితే కలవకుంట్ల కవిత బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిస్తున్నాం అన్నారు.తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిలు స్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర బీసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య , తుల మధుసూదన్ రావు, శాఖ పురం భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, ఆరెంధుల రాజేశం, వేముల అశోక్, శాఖ పురం కోటేశ్వరరావు, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, నగునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పరిస్థితి అగమ్య గోచారం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బసిరెడ్డి పల్లి కో డువటూరు గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను వరి నారు మడులను లనుపరిశీలించారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుండి బచ్చన్నపేట మండలంలో వర్షాలు సక్రమంగా పడక భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసిన వరి పంటలు గతంలో ఎండిపోయి అనేక అవస్థలు పడుతున్న ఈ వర్షాకాల సీజన్లో 40 శాతం కూడా రైతులు నాట్లు వేయలేదని వానాకాలం కోసం ఎదురుచూస్తూ పోసిన వరి నార్లు ముదిరిపోయి రైతులు నాట్లు వేయలేకఅనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారుకావున ప్రభుత్వం రైతులకు ప్రత్యామ్నాయ విధానాలు ఏర్పాటు చేయాలని ఉచితంగారైతులకు విత్తనాలు ఎరువులు అందించి ఆదుకోవాలని గోదావరి నీటిని దేవాదుల ప్రాజెక్టుల ద్వారా వెంటనే రిజర్వాయర్లు నింపి చెరువులు కుంటలు నింపాలని ప్రభుత్వాన్నికోరారు,వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ,బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ,మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య, అన్నే బోయిన రాజు, పర్వతం నరసింహులు, రామగల అశోక్, బోడపట్ల బాలరాజు, రాళ్ల బండి కనకచారి, తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## పడిపోయిన ప్రాథమిక ఆరోగ్య సూచిక బోర్డు ముళ్ళ చెట్లతో మూసిపోయిన సిబ్బంది గదులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 15 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) లక్షలు పెట్టి కట్టిన బావ నాలను ఆస్పత్రి సిబ్బంది విశ్రాంతి గదులు నిరుపయోగం కనిపింస్తున్నాయి గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గదులు ఇప్పుడు నిరుపయోగంగా ముళ్ళ చెట్లతో దారి కనిపించకుండా మూసుకో పోయి ఉండడంవల్ల పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి ప్రభుత్వాలు లక్షలలు కూడబెట్టి కట్టించిన గదులను కొన్ని సంవత్సరాల నుండి వాడకపోవడంతో వాటి చుట్టూ పిచ్చి మొక్కలు ముళ్ళ చెట్లు పెరిగి గదులు పూర్తిగా మూసుకుపోయి కనిపిస్తున్నాయి దవఖాన అధికారులు పట్టించుకో పోగా కుక్కలకు పందులకు స్థావరంగా మారింది ప్రభుత్వాలు మారిన అధికారులు తీరు మారినట్లు కనిపిస్తుందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రోగుల ఆరోగ్యాలు బాగు చేయాల్సిన డాక్టర్లలు సిబ్బందికి ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను పట్టించకపోకపోవడం తో మండల ప్రజలు పట్ల పలు ఆరోపణలు విన్పిస్తున్నాయి.

# వేణుగౌడ్ ఇంట్లో మంత్రి శ్రీహరి ముదిరాజ్‌కు ఘన స్వాగతం



శంషాబాద్, జూలై 15 మన సాక్షి గొంతుక ప్రతినిధి):పశుసంవర్ధక, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ శంషాబాద్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుముద్దగౌని వేణుగౌడ్ నివాసాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నేతల మధ్య ఆత్మీయ ముచ్చట జరిగింది. అనంతరం మంత్రి ఘనంగా సత్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, "ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పథకాల అమలులో ప్రగతిశీలంగా పనిచేస్తోంది. రైతులకు మద్దతు ధర, గృహలక్ష్మి, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనతో ప్రభుత్వ కార్యక్రమాలు ముందడుగు వేస్తున్నాయి. పశుసంవర్ధక రంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం" అని వివరించారు.కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని వేణుగౌడ్ మాట్లాడుతూ, "ప్రజల నాడిని అర్థం చేసుకుని ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటి ముంగిటకు తీసుకెళ్లే విధంగా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారు. మంత్రి పర్యటనతో మా ప్రాంత అభివృద్ధికి మెరుగైన అవకాశం అందుతుంది" అని అన్నారు.యువ నాయకుడు బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ మంత్రి శ్రీహరిని శాలువాతో సత్కరించారు. "గ్రామీణాభివృద్ధి, యువత ప్రగతికి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు సానుకూలంగా ఉన్నాయి. శ్రీహరి వంటి నిబద్ధత గల నాయకులతో పని చేయడం గౌరవంగా భావిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువత నాయకులు పాల్గొన్నారు.మంత్రికి పెద్దఎత్తున స్వాగతం పలికారు.



## మండల కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక....

ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక.కందుకూరు మండల కేంద్రంలో కురుమ సంఘము సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం, ప్రధాన కార్యదర్శిగా సిద్ధాల శ్రీనివాస్ కురుమ ముచర్ల గార్లని సంఘము సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అచ్చన పాండు మాట్లాడుతూ కురుమ కులస్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తామన్నారు, కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని నీతి నిజాయితీకి మరు పేరు ఉన్న కురుమలని అదే నిబద్ధత తో అన్ని రంగాలలో కురుమలు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ, బండ ఆంజనేయులు కురుమ, ఎగ్గిడి చిన్న ఐలయ్య కురుమ, బక్క మల్లేష్ కురుమ, గౌర ప్రభాకర్ కురుమ, బండ నర్సింహా కురుమ, సరికొండ జగన్ కురుమ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఏకుల మహేందర్ కురుమ,మోటే జంగయ్య కురుమ,ఎమ్మిడి జంగయ్య కురుమ, దొడ్డి కృష్ణ కురుమ,ఏకుల మల్లేష్ కురుమ, దేవయ్య కురుమ, మోటే రమేష్ కురుమ,శేఖర్ కురుమ,నర్సింహా కురుమ, కుమార్ కురుమ,శ్రీరామ్ కురుమ, జగదీష్ కురుమ, సత్యం కురుమ, కృష్ణ కురుమ,మండలం లోని అన్ని గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు కేపీపై దాడి... దారుణం!

నిజం రాస్తేనే టార్గెట్ చేస్తారా?దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల డిమాండ్ షాద్‌నగర్, జూలై 15 (మన సాక్షి ప్రతినిధి):ప్రజలకు నిజాన్ని తెలిపే జర్నలిస్టుపై దాడి%ఽ% ఇది పత్రికా స్వేచ్ఛపై పడ్డ మచ్చ అని షాద్‌నగర్ జర్నలిస్టులు మండిపడ్డారు. సీనియర్ జర్నలిస్టు కేపీ వాహనంపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు."నిజం చెప్పినందుకు దాడి చేస్తే ఎవరూ నోరు తీసే పరిస్థితి ఉండదు. ఇది పత్రికా రంగానికి అవమానం" అంటూ మండిపడ్డారు.ఈ ఘటనపై షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టులు లటుపల్లి మోహన్ రెడ్డి, టంగుటూరి సంజయ్ కుమార్, కస్తూరి రంగనాథ్, మారం చంద్రశేఖర్, సాయినాథ్ రెడ్డి, భైరమోని మహేష్, అరుణ్ కుమార్, దర్శనం శంకర్, సురేందర్, ప్రవీణ్ యాదవ్ తదితరులు కేపీని పరామర్శించి సంఘీభావం తెలిపారు."కేపీ మాత్రమే కాదు%ఽ% నిజం రాసే ప్రతీ జర్నలిస్టుపై ఇదొక హెచ్చరికలా మారింది. అందుకే దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి" అని స్పష్టం చేశారు.దాడిలో పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేశారు.

## ప్రభుత్వపాఠశాలలో సమస్యలతో

### కూరుకపోతున్న వైన్యం.జోగులాంబ గద్వాల జిల్లా బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 15 (ప్రజా గొంతుక): విజయ భాస్కర్




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బడి బయటకు వచ్చి మాకు మూత్రశాలలు , తినే అన్నంలో నాణ్యత పాటించడం లేదని విద్యార్థులు బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షులు మాజ్ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది .. ఎన్నోసార్లు విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేదని విద్యార్థులు తెలియజేస్తా ఉన్నారు. మా సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులకు గురవుతు న్నామని విద్యార్థులు ఆరోపి స్తున్నారు.బీఆర్ఎస్వి తాలూకా అధ్యక్షులు మాజ్ మాట్లాడుతూ..మేము బడిబాట నిర్వహించిన సమయంలో ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి ఎన్నో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని , బాలికలు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం వదిలేసిందని పట్టించుకునే నాదుడే లేదని వారు ఆరోపించారు. విద్యాధికారులు వెంటనే ప్రతి పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు , మూత్రశాలలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్.



## జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ ఎస్పీ చేతులమీదుగా సహుద్యోగికి

### ఆర్థిక సహాయాన్ని అందించిన పోలీసులు

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 15 విజయభాస్కర్ జిల్లా ఎ.ఆర్ హెడ్‌క్వార్టర్స్ లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమూహంగా తమ సహోద్యోగి రాజశేఖర్ కు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఇటీవల రాజశేఖర్ గారికి పుట్టిన శిశువు గర్భంలో ఉన్న ఉమ్మ నీటిని ( వుంబ్ వాటర్) మింగిన కారణంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే, ఎ.ఆర్ హెడ్క్వార్టర్స్ సిబ్బంది మనస్ఫూర్తిగా డబ్బు సేకరించారు సేకరించిన 80,000 రూపాయలను ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారి చేతుల మీదుగా రాజశేఖర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు సహుద్యోగి ఆపద సమయంలో అందరం కలిసి ఆదుకోవడం పోలీస్ కుటుంబ పరస్పర సహకారానికి అద్భుత ఉదాహరణ" అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో సతీష్ గారు, ఆర్ఎస్ఐ విజయభాస్కర్ గారు మరియు తోటి పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ జెడ్పిటిసి కాశపోగు రాజు 39జన్మదిన వేడుకలు .

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 15 ( ప్రజా గొంతుక ): విజయ భాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మాజీ జెడ్పిటిసి కాశ పోగురాజు జన్మదిన వేడుకలు అల్లంపూర్ చౌరస్తాలోని టోల్గేట్ దగ్గర తన కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరపడం జరుగుతుంది ఈ సందర్భంగా కాశ పోగు జాన్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించే హృదయం ఉన్నవాడని అలాగే ప్రజా సమస్యలపై పోరాడేవాడని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఒక ఉన్నతమైన పదవిలో ఉండాలని మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కురుమన్న ఆంజనేయులు మతిన్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం అభినందనీయం

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల యాదగిరి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం చేయడం పట్ల ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. కులగణ సామాజిక విప్లవానికి నాంది పలికే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విప్లవత్మక నిర్ణయం తీసుకుందన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత 10 ఏళ్లలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేద ని ఎద్దేవ చేశారు. నేడు ఇంద్రమ్మ ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాప్ లో సన్న బియ్యం,రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి ఉచిత బస్సు, జీరో బిల్లు కరెంటు, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు ఇలా ఎన్నో పథకాలు మంజూరు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వానికి బీసీలంతా రుణపడి ఉండాలన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025

# బీసీల మహా ధర్నాలో పాల్గొన్న.. ప్రేమ్ కుమార్ గౌడ్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ఇందిరా పార్క్, హైదరాబాద్బీసీ రాజకీయ హక్కుల సాధన కోసం బహుజన గళం వచ్చేస్థానిక సంస్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం బీ.సీ లకు రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పంతో,బీ సీ కుల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలోహైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించిన బీసీ మహాధర్నా గంభీరంగా జరిగింది.ప్రతిసభలో బి.సి. రిజర్వేషన్ల ప్రతి బిల్లపై పార్లమెంట్ లో బి.సి. చర్చబీసీ కుల సంఘాల జెఏసినాయకత్వం ఏక్తా శక్తి భరోసాస్థానిక సంస్థలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఈ ధర్నాలో కేంద్ర బిందువైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మండలపరిషత్తులు, కార్పొరేషన్లు వంటి ప్రతి స్థానిక సంస్థలో బీసీలకు సరైన స్థాయిలో రాజకీయ హక్కు కల్పించాలి. బీ.సీ వర్గాలు ఓటు వేయడానికే పరిమితమవకూడదు పాలనలో భాగస్వామ్యం కలిగి ఉండాలి అనే స్పష్టమైన సందేశం వెలువడింది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు బీ.సీ ల జనాభాకు అనుగుణంగా, కనీసం 42% రిజర్వేషన్లు రాజకీయ, పాలనా వ్యవస్థలో కల్పించాలని డిమాండ్ చేశారు.ఇది ఓ సామాజిక ఉద్యమం కాదుఇది రాజకీయ సమానత్వం కోసం సాగుతున్న న్యాయ పోరాటం. ఈ కార్యక్రమంలో యువనేత రవీందర్ యాదవ్ , ఏఎంసి మాజీ చేర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ,యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ , మాజీ ఎంపీటీసీ మల్లేష్ , మాజీ సర్పంచ్ శ్రీను , గణేష్ , నరేష్ , దశరథ్, సుభహన్ , శ్రీశైలం , అరవింద్ , అసిఫ్ , భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# 50వ సారీ రక్తదానం చేసిన - గంగబోయిన బుచ్చయ్య...



ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 15 (మన సాక్షి గొంతుక ): షేకుపల్లి గ్రామం ఎర్రవల్లి మండలానికి చెందిన కుర్వ నాగమ్మ (30) కు అనారోగ్య ప్రాబ్లం వలనఅత్యవసరంగా బ్లడ్ అవసరం కాగా ...శాఖాపూర్ (గ్రా), పెబ్బేరు ( మండలం), వనపర్తి ( జిల్లా) కు చెందిన గంగబోయిన బుచ్చయ్య 50వ సారీ రక్తదానం చేయడం జరిగింది.. అతనే కాక అతని ఫ్రెండ్స్ తో గ్రూపుగా ఎంతోమందికి రక్తదానం చేసి చేపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు..



# పసుల వెంకటేష్ మరణం చాలా బాధాకరం

–అంతిమయాత్రలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల కేంద్రానికి చెందిన పశుల వెంకటేష్ ముదిరాజ్ హెడ్ కానిస్టేబుల్, సోమవారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మంగళవారం మంచాల గ్రామానికి వచ్చి వెంకటేష్ అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ప్రమర్శించి, ఓదార్చారు .అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఒక మంచి క్రికెటర్ ను కోల్పోవడం చాలా బాధాకర విషయమని అన్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఆత్మీయుడుగా ఉండేవారని అన్నారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం తీరనిలోటు అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచాల ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి,నాయకులు మహేష్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, శివ గౌడ్, మధు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రికెట్ క్రీడాకారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 15. మంచిర్యాల జిల్లా లోని లక్సెట్టీపేట్ మున్సిపాలిటీ ఎమ్మార్వో కార్యాలయంలో పేద ప్రజలకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... ఒక్కొక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం,సంక్షేమ పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదం ఇస్తున్న ప్రజలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 15 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం లో గల అన్ని పాఠశాలలకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు ఆటల కోసం స్పోర్ట్స్ కిట్స్ కేటాయించడం జరిగింది ఇట్టి కిట్స్ లను బుగ్గారం మండల ఎంపీడీవో అఫ్జల్ మరియు మండల విద్యాధికారి వెంకటేశ్వర్ సమక్షం లో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్స గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేని శంకర్, తాడేపు ప్రేమ్ కుమార్ బుగ్గారం హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి, సి ఆర్ పి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యమా?

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మామిడిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, పనులు నత్తనడకన సాగితే ఎలా సాగుతుంది? బాధ్యతగల వైఖరిని ప్రదర్శించాలి,” అంటూ అధికారులను ఆమె హెచ్చరించారు.డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా, ఎస్ఎన్డీపీ నాలా వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. నాణ్యతకు లోటుపడకుండా, వేగంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిఈ వెంకన్న, ఏ ఈ హరీష్, ఏవో అరుణ, డిపిఓకిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు వినయ్ సంపత్, రాకేష్, కళ్యాణ్, ఎస్సై యాదగిరి, మేనేజర్ నాగేశ్వరరావుతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన ఏడుగురు వ్యక్తుల బహిష్కరణ...




మన సాక్షి గొంతుక /తొర్రూరు జులై 15. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, తొర్రూర్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి పై లేనిపోని విమర్శలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. పాత వాళ్లు కొత్త వాళ్లు అంటూ కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన కొత్తవారు విమర్శించడం సిగ్గుచేటని... కాంగ్రెస్ పార్టీ సీనియర్లు అందరూ పార్టీలోనే ఉన్నారని పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారిని పక్కన పెట్టడం జరిగిందని అన్నారు. పార్టీ నుండి బహిష్కరించిన వారిలో మెరుగు మల్లేశం, చిట్టి మల్ల మహేష్, జాటోత్ బాలు నాయక్, ఎద్దు మహేష్ జినుగా రవీందర్ రెడ్డి ధర్మారపు శ్రీనివాస్ ధర్మారపు వంశీకృష్ణ లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని తెలిపారు. పదవులు ఉన్న వారిని, తీవ్ర విమర్శలు చేసిన వారిని వదిలేసి పిచ్చికలపై బ్రహ్మాస్త్రం చేసిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ యొక్క బహిష్కరణ పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న పలువురు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పెద్దవంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్, తొర్రూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్, గుండాల నరసయ్య, అచ్చిరెడ్డి, రాజేష్, ముద్దసాని సురేష్, జాటోత్ సురేష్ నాయక్, నరేష్ నాయక్, మంగళపల్లి యాకయ్య,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ విషయంపై విలేకరులు తొర్రూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను నిబంధనలు ఉల్లంఘచి మాట్లాడిన వారిని వదిలేసి ఇతరులను సస్పెండ్ చేయడం ఏంటని అసలు పార్టీకి సభ్యత్వాలు ఉన్నాయా..? అని అడుగగా సీనియర్లకు మాత్రమే సభ్యత్వాలు ఉన్నాయి ఎవరికి లేవని వారు బదులిచ్చారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 60 ఏండ్లలో సాధించని అభివృద్ధి.. బీఆర్ఎస్ పాలనలో సాధించాం.....



మన సాక్షి గొంతుక /మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండలం రాంపూర్, రాజారాం ఎంపీటీసీ స్థానాల పరిధిలోని రాంపూర్, ఓగులపూర్, రాజారాం, నూకపల్లి బీఆరెస్ పార్టీ శ్రేణులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులకు 11 సార్లు రైతుబంధు దాదాపుగా 70 వేల కోట్ల రూపాయలు మరియు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్తు సకాలంలో ఎరువులు విత్తనాలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా లక్ష రూపాయలు ఆసరా పెన్షన్లు 200 నుంచి 2016కు పెంచి ఇవ్వనైనది. అని తెలిపారు. గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వంలో అనేక గ్రామపంచాయతీలు అభివృద్ధిలో పథంలో నడిచాయ్. 60 ఏళ్లు అభివృద్ధికి నోచుకోని పల్లెలు నేను ఎమ్మెల్యే గా ఉన్న గత ఐదు సంవత్సరాల పాలనలో అద్భుతంగా అభివృద్ధి చెందినవి అని తెలిపారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో రిజర్వేషన్లు ఏది వచ్చిన టికెట్టు ఎవరికి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అన్నికి స్థానాలు గెలిచే విధంగా అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావు, సాగర్ రావు, మధుసూదన్ రావు, జనగం శ్రీనివాస్, ఏడిపల్లి అశోక్, బైరెదల శ్రీలత, పొన్నం సరోజన, బద్దం తిరుపతి రెడ్డి, బద్దం తిరుపతి, క్యాతం భూపతిరెడ్డి, బొంకురి వేణురావు, కమటం గంగరాజం, పొన్నం మల్లేశం, అమీర్, అల్లూరి అనిల్ రెడ్డి, భూసి గంగాధర్, కిష్టనెడ్డి, సుదర్శన్, మిట్టపల్లి దశరథం, జోగినిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల నగేష్, తదితరులున్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడికి 25 బియ్యం అందజేత:

రోడ్డు ప్రమాదంలో వెన్నుముక విరిగి మంచనికే పరిమితమైన సుబ్లేడు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గండమల్ల నవీన్ ను మంగళవారం %దీ=ూ% మండల నాయకులు కీసర సంకీర్త్ రెడ్డి పరామర్శించారు. ఇటీవలె కాలంలో నవీన్ వాళ్ళ అమ్మ చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ %దీ=ూ% పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వారితోపాటు %దీ=ూ% నాయకులు గండమల్ల సూరయ్య,వశపొంగు మల్లయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి...

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్ నుండి ఆర్డివో ఆఫీసు వరకు సుమారు 400 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తొర్రూర్ ఆర్డిఓ గణేష్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసినారు,తొర్రూర్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ నేతలు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త ,జిల్లా నాయకులు ఎండి అమీర్ ,తొరూరు మండల ఉపాధ్యక్షుడు మహేష్ మండల నాయకులు అక్షయ అనిత వినోద్ ప్రవీణ్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి వద్ద జలాభిషేకం

### నిర్వహించిన ఫ్రెండ్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ మిత్రులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అన్నదాత దిగాలు చెందుతున్న నేపథ్యంలో వర్షాలు కురిసి రైతుల పంటలు మంచి దిగుబడి ఇవ్వాలని ఫ్రెండ్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ జనగామ ఆధ్వర్యంలో యశ్వంతపూర్ ఎల్లమ్మ గుడి వద్ద ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావటి రమేష్,కత్తుల మురహరి,మల్లేష్,సత్తి రెడ్డి,నర్సింగ రమేష్,గాజులపాటి వీరోజీ,మోహన్,బొజ్జం లక్ష్మణ్, నర్సింగ కిరణ్,సుమన్ తదితరులు పాల్గొని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలకు అత్యదిక దిగుభడులు రావాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.




## బాలాపూర్ బోనాలల్లో ప్రత్యేక భద్రత కల్పించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వర నియోజకవర్గంలో డీసీపీ సునీత రెడ్డి ని ఏసిపి జానకి రెడ్డిని బాలాపూర్ సిఐ సుధాకర్ ని ఘనంగా శాలువతో సన్మానం చేయడం జరిగింది గురువారం 17 జులై 2025 బాలాపూర్ మండలం మరియు బాలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిర్వహించే బోనాల సందర్భంగా సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీ బోర రవి మాదిగ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ అన్న మహిళా నాయకురాలు జై ఇంద్ర ఆనంద్ పట్వారి కృష్ణ యాదవ్ పాల్గొనడం జరిగింది



## శాకంబరిగా బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ పట్టణం మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాడమాసం పురస్కరించుకొని వైభవోపేతంగా ఉత్సవాలు జరిగాయి. అమ్మవారు శాకంబరి అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు,ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాలనీలోని మహిళా భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి జలకడవడలతో కలశాలతో అభిషేకాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని,అందరు పిల్లా పాపలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాలనీ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## బీసీల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: బిసిల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవించిందని సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లోని ఓం సాయి ఫంక్షన్ హాల్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమితి రాష్ట్ర కార్యదర్శి పన్నీరు సత్యనారాయణ అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేస్తూ బిసిల గుండెల్లో భావజాల వ్యాప్తి కోసం ఊరూరా ఇంటింటా ప్రతి బిసి కలుస్తామన్నారు. గ్రామస్థాయి నుండి బిసి ఉద్యమం నిర్మిస్తామని, ఇందులో భాగంగా ఆగస్టు 3న రాష్ట్రవ్యాప్తంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులుగుణిగంటి చంద్రశేఖర్,ఆవుల వెంకట్ యాదవ్, చుంచు శ్రీనివాస్ సెక్రటరీ బ్రహ్మం రజక,రామమూర్తి,ప్రకాష్,జిల్లా నాయకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జి.కృష్ణ,మంగళంపల్లి రాజు,ఆలేటి లింగం,గుణిగంటి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## నవ్వు ఆరోగ్యానికి దివ్య ఔషధం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామమానవులు సహజసిద్ధంగా నవ్వే ప్రక్రియ ఆరోగ్యానికి దివ్య ఔషదంగా పని చేస్తుందని జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ అన్నారు. మంగళవారం జనగామ గణేష్ వాడలో జరిగిన "హాస్యపు జల్లులు కవులు కళాకారుల పాత్ర " అనే అంశంపై ఇష్టా గోష్టి నిర్వహించారు. కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఉరుకుల పరుగుల జీవన పయనంలో ప్రజలు ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతున్నారని ఆయన అన్నారు. మానసిక ఉల్లాసానికి,ఉత్సాహనికి నవ్వు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సామాజిక చైతన్యానికి సాహిత్యాన్ని సృజిస్తున్న కవులు హాస్యాన్ని పండించే కడుపుబ్బ నవ్వించే హాస్యంపై కవితలు, పాటలు రాయాలని కోరారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న కవులు హాస్యఛలోక్తులు విసిరి నవ్వుల హరివిల్లుగా వేదికను మార్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి,జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్,తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్,వర్కింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరా పార్క్ వద్ద మంగళవారం తలపెట్టిన ధర్నాకు జనగామ పట్టణ బిఆర్ఎస్ పార్టీ బి సి నాయకులు పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ జుకంటి శ్రీశైలం,నీల యాదగిరి, మామిడాల రాజు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ ప్రసిడెంట్ ఉల్లెంగుల సందీప్,యూత్ ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం,దండు ఉపేందర్, తరిగొప్పల మండలనాయకులు మాజీ ఎం పి టీ సి చిరువేరు,లింగం,తాళ్లపల్లి రాజేశ్వర్ తదితరులు బయలుదేరారు.

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ:**




## మార్గమధ్యంలో సర్టిఫికెట్స్ పడిపోయినవి...



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మండల కేంద్రానికి చింతల రోహిత్ అనే యువకుడికి డిగ్రీ మెమోస్ మార్గమధ్యంలో పోగొట్టుకున్నాడు. మల్యాల లోని రోహిత్ తన ఇంటి నుండి మీ సేవ కేంద్రానికి పై చదువుల కోసం ఆన్లైన్ అప్లికేషన్ చేయడానికి వెళ్లే మార్గమధ్యలో సర్టిఫికెట్లు పడిపోయినట్లు రోహిత్ తెలిపాడు. ఎవరికైనా సర్టిఫికెట్ దొరికినచో ఈ సెల్ నెంబర్ 9553774474 ను సంప్రదించగలరని విద్యార్థి రోహిత్ కోరాడు.

7

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 16
జులై 2025




## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో లయన్ పూర్వ జోన్ చైర్మన్ ఎలికట్టే నరేందర్ జన్మదినం సందర్భంగా స్థానిక ఏబివి హైస్కూల్ విద్యార్థులకు 250 నోట్ బుక్స్ అందజేశారు.అలాగే రాజరాజేశ్వరి వృద్ధశ్రమంలో 30 మంది వృద్దులకు అల్పాహారం అంద చేయడం జరిగింది.లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు బండ బిక్షపతి అధ్యక్షతన ఈ సేవా కార్యక్రమలు నిర్వహించారు.ప్రతి ఒక్కరు తమ జన్మదినం సందర్భంగా - తమకు తోసిన సహాయం చెయ్యగలరనికోరడమైనది.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి దాసరి సుమన్,పూర్వ అధ్యక్షులు గాదే నర్సింహులు,క్లబ్ సభ్యులు నర్సిరెడ్డి,కృష్ణమోహన్, నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయలపై మెరుపు దాడి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 15 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లోని రాపల్లి గ్రామం సమీపంలో పేకాట ఆడుతున్న 4 మందిని గొల్లపెల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సిబ్బందితో కలిసి మంగళవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 4 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.4000/- నగదు నాలుగు సెల్ ఫోన్ నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు నిందితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి హెచ్చరించారు.




### శ్రీ శంకర విద్యా నిధి పథకం కింద

## ముస్తాబాద్‌లో బ్యాగుల పంపిణీ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ముస్తాబాద్లో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది, దీని ద్వారా 10 మంది విద్యార్థులు ప్రయోజనం పొందారు. ఈ గొప్ప ప్రయత్నాన్ని లిలికలాడి శ్రీ ఆది శంకర మఠం నిర్వహించింది, విద్యార్థుల విద్యా కార్యకలాపాలలో వారికి మద్దతు ఇవ్వడం మరియు నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం.కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూత్రి క్షేత్ర ఆచార్య, మాట్ మేనేజర్ శ్రీపద్ శర్మ, మాట్ ప్రధాన పూజారి సతీష్ శర్మ, ముస్తాబాద్ హనుమాన్ ఆలయ ప్రధాన అర్చకుడు రాజేశ్వర శర్మ, అయ్యప్ప దేవాలయం వ్యవస్థాపకుడు రాజు గురుస్వామి, ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకుడు బాలరెడ్డి నిర్వహించారు.



## రాయికల్ ప్రెస్ క్లబ్ (రి) అధ్యక్షునికి సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి రాయికల్ఈ నెల 9న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్లూజె(ఐజెయు) జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో రాయికల్ ప్రెస్ క్లబ్(రి) అధ్యక్షుడు నాగిరెడ్డి రఘుపతిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని లిమ్రాగార్డెన్ లో స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టియుడబ్లూజె(ఐజెయు)అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి సంపూర్ణచారి,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు బాసెట్టి హరీష్, సాజిత్ పాషా, నిమిష కవి రాజేష్,పవిత్ర,ఇందూరి నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.




## బీసీల మహా ధర్నాకు తరలిన నాయకులు

### పాల్గొన్న బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద బిసిలతో ధర్నా నిర్వహించడం జరిగినది,ధర్నాకు బచ్చన్నపేట మండలానికి చెందిన బిసి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తరలి వెళ్లడం జరిగినది. ధర్నాలో కామారెడ్డి లో చేసిన బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లకు 42% రిజర్వేషన్ ఇస్తున్నాం అని చెప్పే ప్రభుత్వం వెంటనే అట్టి బిల్లుకు చట్టభద్దత కలిపించి అమలులోకి తీసుకురావాలని ఇట్టి రిజర్వేషన్ ను అన్ని రంగాలలో అమలు చేయాలని తీర్మానం చేయడం జరిగింది.ఇట్టి ధర్నా కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి పిరోజ్ ,తాజా మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ ఎంపీటీసీల ల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనుకయ్య గౌడ్, గూడెపు లతశ్రీ తిరుపతి గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లు ముషిని సునీత రాజుగౌడ్,కోనేటి స్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ బాలచందర్, నాయకులు కిష్టయ్య,ముషిని శ్రీశైలం గౌడ్,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బచ్చన్నపేట మండలంలో చెరువులు, కుంటలు నింపుతాం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో గోదావరి జలాలతో చెరువులు ,కుంటలు నింపుతామని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూ బొమ్మకూరు డ్యామ్ నుండి తపాస్పల్లి డ్యాంకు గత ఐదు రోజుల నుండి నీళ్లను విడుదల చేయడం జరిగిందని, ఇంకా సుమారు 15 రోజుల వరకు నీళ్లను విడుదల చేసి బచ్చన్నపేట మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో చెరువులను, కుంటలను నింపడమే లక్ష్యంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇది రైతన్నల ప్రభుత్వమని రైతన్నల అభివృద్ధి కోసం 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అమలు చేసిందని, పేద ప్రజలకు సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లు, ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదాల మల్లారెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, గార్లపాటి మైపాల్ రెడ్డి, బొట్టు గణపతి, కట్కూర్ కాంగ్రెస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.